# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 16 జూన్ 2024

పేజీలు : 10


## 2.12 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన బీజేఎంపీ మేయర్: మద్దెల లతా ప్రేమ్ గౌడ్



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 15) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని లో 7, 16, 18, వార్డులలో 2.12 కోట్ల రూపాయల నిధులతో శనివారం మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ పూలపల్లి రాజేందర్ రెడ్డిలు స్థానిక కార్పొరేటర్లతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు మిగతా 2లో

అంచెలంచెలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ప్రజల చెంతకు

- ఎన్నికల కోడ్‌తో పథకాల అమలుకు మూడు నెలలు అడ్డుకట్ట
- ఆరు గ్యారంటీలు ప్రజలకు అందించేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- అబ్దుల్లాపూర్‌మెట్‌లో కళ్యాణలక్ష్మి, షాదిముబరక్ చెక్కుల పంపిణి
- 113 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 13 లక్షల13 వేల సాయం అందజేత



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-15) : అంచెలంచెలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరుతాయని, ఎన్నికల కోడ్‌తో పథకాల అమలుకు అడ్డుకట్ట పడిందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చన ఆరు గ్యారంటీల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలలోని శివ గార్డెన్స్‌లో శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంతో పాటు పెద్దఅంబర్‌పేట, తుర్కయాంజాల మున్సిపాలిటీలకు చెందిన 113 మంది లబ్ధిదారులకు రూ.1,13,13,108 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎంపిపి బుర్ర రేఖమహేందర్ గౌడ్, చైర్ పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి, జడ్పీటీసీ బింగిదేవదాస్ గౌడ్, తహశీల్ధార్ రవీంద్రనాథ్ దత్తు, ఎంపిడిఓ శ్రీవాణితో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెకుకలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

## పంచాయతీ అవార్డులకు నివేదిక సిద్ధం

- తొమ్మిది థీమ్ లకు తొమ్మిది గ్రామాల గుర్తింపు
- పంచాయతీ రాజ్ కమిషన్‌కు నివేదన
- ఇక మిగిలింది ఆమోదమే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 15): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో పంచాయతీ అవార్డుల ప్రధానానికి నివేధిక సిద్ధమైంది. జిల్లాలో ఏయే గ్రామ పంచాయతీ, ఏయే రంగంలో పురోగతిని సాధించిందో అందుకు సంభందించిన వివరాలను జిల్లా యంత్రాంగం ఈ నివేధికలో పొందుపర్చింది. దాని ప్రకారం తొమ్మిది థీమ్ లకు తొమ్మిది గ్రామాలను ప్రతిపాదించారు. ఈ నివేధికను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు నివేదించారు. ఇక మిగిలింది కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను ఆమోదించటమే. దేశ వ్యాప్తంగా, అభివృద్ధిలో ముందుకు సాగుతున్న గ్రామాలను గుర్తించి, అవార్డులను ప్రదానం చేసి ప్రోత్సహించాలన్నది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం. తద్వారా మిగిలిన గ్రామ పంచాయతీలను కూడా అభివృద్ధి వైపుకి తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో అవార్డులను ప్రధానం చేస్తోంది. అందులో భాగంగా, తొమ్మిది థీమ్ లను గుర్తించి, ప్రతి సంవత్సరం తొమ్మిది అవార్డులను ప్రధానం చేస్తోంది. అందుకు గానూ జిల్లా కలెక్టర్ నుంచి నివేధికలను ఆహ్వానిస్తోంది. అందులో భాగంగానే జిల్లా యంత్రాంగం ఈ సారి కూడా నివేదికను రూపొందించి, రాష్ట్రానికి నివేదించింది. ఇందుకు సంభందించి వివరాలు ఇలా ఉన్నాయి

**థీమ్ వన్ కింద:**

- లైవ్లీ హుడ్ పంచాయతీగా ఎల్లంపేట: పావర్టీ అండ్ లైవ్లీ హుడ్‌లో మేడ్చల్ మండలానికి చెందిన ఎల్లంపేట్ గ్రామాన్ని

-థీమ్ 2 కింద: హెల్దీ పంచాయతీ గా ఆలియాబాద్:అలాగే, జిల్లాలో ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిన పంచాయతీగా శామీర్ పేట మండలం ఆలియాబాద్ ను ఎంపిక చేసి నివేధికను పంపించారు.

-థీమ్ 3 కింద....చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీగా కీసర మండలం అంకిరెడ్డి పల్లి గ్రాన్ని

-థీమ్ 4 కింద.... వాటర్ సఫీషియంట్ పంచాయతీగా... మూడు చింతల పల్లి మండలం నాగిషెట్టిపల్లి గ్రామాన్ని,

థీమ్ 5 కింద ...క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీగా.. ఘట్ కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామ పంచాయతీని గుర్తించారు.

-థీమ్ 6 కింద...తగిన మౌలిక సదుపాయాలు ఉన్న గ్రామ పంచాయతీగా శామీర్ పేట మండల కేంద్రాన్ని

-థీమ్..7 కింద.. సోషల్ సెక్యూరిటీ కల్పన గ్రామపంచాయతీగా కీసర మండలం తిమ్మాయపల్లి గ్రామ పంచాయతీనీ..

-థీమ్ 8 కింద...గుడ్ గవర్నెన్స్ గ్రామపంచాయతీగా మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామాన్ని

-థీమ్ 9 కింద....ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామాన్ని గుర్తించి, రాష్ట్రానికి ప్రతిపాదించారు. పంచాయతీల అవార్డుల ప్రధానం కోసం అవసరమైన పంచాయతీలను జిల్లా యంత్రాంగం గుర్తించి, నివేదించడంతో ఇక వాటి ఆమోదమే మిగిలి పోయింది.

## ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన మండల బిజెపి నాయకులు



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 15): మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందరెడ్డి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేష్ పటేల్ శనివారం హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో అతిపెద్ద పార్లమెంట్ సెగ్మెంట్ మల్కాజిగిరి లో బిజెపి ఎంపీ అభ్యర్థిగా గెలుపొందడంతో చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఎంపిగా ఎన్నికైన సందర్భంగా వారికి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పూడూరు గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు నవీన్ జోషి ఎంపీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేంద్ర మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నవీన్, బిజెపి మండల అధ్యక్షులు రాఘవేందర్, ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు ఎక్కడ

జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్ 15) : జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత జివో నెంబర్ 317 పేరుతో ఉద్యోగలు ఖాళీలుగా ఉన్నాయని ,ఇప్పుడు ఖాళీలుగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు ఎక్కడ ఉన్నాయని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాయలంలో కలెక్టర్‌కు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో స్థానిక డి ఈడి,బిఈడి చేసిన నిరుద్యోగ ఉపాధ్యాయులకు జరుగుతున్న ఆన్యాయం గురించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బొక్క నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో నేడు ఉన్న ఉపాధ్యాయ ఖాళీలు 400 పైగా ఉన్నాయని అన్నారు.జిల్లాకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి కూడా స్థానికేతరులతో ఖాళీలు పూర్తి చేశారని తెలిపారు.10 నుండి 12 సంవత్సరాలుగా డిఎస్సి కోసం ప్రిపేర్ అవుతున్న గ్రామీణ నిరుద్యోగులకు నోట్లో మట్టి కొట్టారని అన్నారు.రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం లోకల్ వాటా 95 శాంత ఉండాలని , కొంత మంది రాజకీయ నాయకుల స్వార్థంతో అధికారుల అవినీతివల్ల 2021 నుండి 2023 వరకు జిల్లాలో ఉపాధ్యాయ ఉద్యోగాలను అమ్ముకొని జిల్లాకు అన్యాయ చేశారని తెలిపారు. మిగతా 2లో

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి బదిలీ....

- వికారాబాద్ కొత్త కలెక్టర్‌గా ప్రతీక్ జైన్
- ప్రస్తుత కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నల్గొండకు బదిలీ
- పనిచేసినన్ని రోజులు ప్రజల మన్ననలు పొందిన కలెక్టర్ నారాయణ రెడ్డి



బదిలైన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



వికారాబాద్ జిల్లా కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్15): వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులను జారీ చేసింది. 2023వ సంవత్సరం, ఫిబ్రవరి రెండో తేదీన ఆయన వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లాలో గాడితప్పిన పరిపాలనను గాడిలో పెట్టే కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యతనిచ్చారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి తనతోపాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. దీంతో క్రమేనా ప్రజా సమస్యలు తగ్గుముఖం పట్టాయి. మిగతా 2లో

# అంచెలంచెలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు



**మొదటిపేజీ తరువాయి...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ ఎంపీ ఎన్నికల కోడ్‌తో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు మూడు నెలల పాటు అడ్డుకట్ట పడిందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను ప్రస్తుతం ఇవ్వటం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న మిగతా చెక్కులను సైతం త్వరలోనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, రేషన్ కార్డులు, ఫించన్లు, ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం రాష్ట్రంలో 9 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. అప్పులు తీర్చుకుంటూ తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాల్సిన భాద్యత తమ ప్రభుత్వం పై ఉందన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు నిరుపేద తల్లిదండ్రులకు ఎంతో భరోస అన్నారు. రాబోయే ఐదేండ్లలో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు దశల వారిగా అందజేస్తామన్నారు. సీఎం రేవంత్‌తోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ఎవరి ప్రోత్బలం లేకుండా కష్టపడి పైకి వచ్చాడు కాబట్టి అన్ని వర్గాల కష్టాలు తాను స్వయంగా చూశాడన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ కృషి చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలన పై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదన్నారు. ఎన్నికల కోడ్‌ను ఆసరా చేసుకున్న ప్రతిపక్షాలు ప్రభుత్వం పై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇన్నాళ్లు అడ్డుగా ఉన్న ఎన్నికల కోడ్ తొలగిపోయిందని ఇప్పుడు ప్రజలు ప్రభుత్వ ప్రజా పాలననూ చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వైస్ చైర్మన్ కొలన్ శ్రీధర్‌రెడ్డి, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణవిజయాశేఖర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ గౌస్ పాషా, పలు గ్రామాల ఎంపీటీసీలు పలువురు తాజా మాజీ సర్పంచ్‌లు, వివిద శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

## 200 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 15) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 92 మంది లబ్ధిదారులకు రూ. 92,10, 672 రూపాయలు కళ్యాణలక్ష్మి చెక్కులను మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాల ద్వార మహిళలు అర్థకంగా ఎదుగుతారని, రాబోయే రోజుల్లో ప్రతి పథకం అమలు చేస్తామని తెలిపారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు. గత ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ ఉండేదని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన ఉంటుందని చెప్పారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు. అనంతరం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 113 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్ పర్సన్లు మర్రి నిరంజన్ రెడ్డి, కప్పరి స్రవంతి, చెవుల స్వప్న, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జెడ్పీటీసీలు భూపతిగల్ల మహిపాల్, బింగి దాసు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్ పర్సన్లు చామ సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, మాజీ చైర్ పర్సన్ కొత్త ఆర్థిక, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, వివిధ గ్రామాల లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సాగునీటి కాలువలను త్వరితగతిన పూర్తిచేస్తాం

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 15): కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడ్గుల మండలాల్లో అపరిష్కృతంగా వున్న మహత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి-82 ఉపకాలువ అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తచేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామి ఇచ్చారు. గత ప్రభుత్వ అసమర్థత మూలంగా రైతులకు పరిహారం మొదలుకొని కాలువలు తవ్వి వదిలేయడం జరిగిందని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపధికన పెండింగ్ పనులు పూర్తిచేసి సాగునీటిని అందించేలా చూస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం సింగంపల్లి శివారులోని కెఎల్ఐ డ-82 ఉపకాలువ నిర్మాణ పనులను నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శనవారం ఎమ్యెల్యే కసిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్.ఈ ఏఎస్ఎన్ రెడ్డి, ఇ.ఇ శ్రీకాంత్, డి.ఇ దేవానంద్, జె.ఇ, ఏ.ఇలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పెండింగ్ పనుల పూర్తికి నిర్దిష్ట ప్రణాళికలు సకాలంలో రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలని ఆయన అధికారులకు సూచించారు. కెఎల్ఐ పనులు ఎక్కడెక్కడ పెండింగ్ ఉన్నాయని, ఎందుకు ఆలస్యమవుతుందని ఆయన అధికారులతో ఆరా తీశారు. వర్షాకాలం నేపధ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై చర్చించారు. అనంతరం పెండింగ్‌లో అంతకుముందు కల్వకుర్తి, వెల్దండ మండలాల్లోని తుర్కలపల్లి, బర్కత్‌పల్లిలో కెఎల్ఐ కాలువ అసంపూర్తి పనులను ఎమ్యెల్యే కసిరెడ్డి పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్యెల్యే, జడ్పి వైస్ చైర్మన్‌ల వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆయా శాఖల అధికారులు, రైతులు ఉన్నారు.

## ప్రజా పాలన ఈ సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 15): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి దరకాస్తులు స్వీకరించేందుకు ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన ఈ-సేవా కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు మున్సిపల్ కమీషనర్ వసంత తెలిపారు. ఈ కేంద్రాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినీయోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు శనివారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆమె ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ఈ సేవా కేంద్రంలో అర్హులైనవారు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి బదిలీ....

**మొదటిపేజీ తరువాయి...** వచ్చిన వెంటనే అటెండెన్స్ యాప్‌ను ఏర్పాటుచేసి కలెక్టరేట్ ఉద్యోగులు అందరు విధులకు సక్రమంగా సకాలంలో హాజరయ్యేల చర్యలు తీసుకున్నారు. ఓవైపు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లాలో అమలయ్యే ప్రభుత్వ పథకాలు గ్రౌండింగ్ అయ్యేలా మరోవైపు కృషి చేశారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంత నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఏది ఏమైనా సమర్థవంతంగా విధులు నిర్వహించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి బదిలీ కావడం బాధాకరమైన విషయం. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్థానంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయన స్థానంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎవరిని నియమించలేదు.

# జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు ఎక్కడ

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వానికి ఆదాయం కోసం మా జిల్లాలోని భూములను ఫార్మసీటి పేరుతో అమ్ముకుంటున్నారని , వ్యవసాయం చేసుకోనే రైతులు ఎక్కడకు పోవాలని ఏలా బతకాలని మా జీవితాలు అంటే ప్రభుత్వాలకు లెక్కలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ జిల్లా ప్రదాన కార్యదర్శి అశోక్‌గౌడ్, జిల్లా కార్యదర్శి పొట్టి రాములు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టి యాధిష్,ఎస్సీ మోర్చ రాష్ట్ర కోశాధికారి రమేష్, బీజేవైఎం లీగల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ అశోక్‌గౌడ్, లక్ష్మీపతి గౌడ్, రూపాక్ సాగర్, మల్లేష్ పాల్గొన్నారు.

## 2.12 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన బీజేఎంసీ మేయర్: మద్దెల లతా ప్రేమ్ గౌడ్

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ బి జె ఎం సి కార్పొరేషన్ పరిధిలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను విడుదలవారీగా పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్పొరేషన్ లో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజిఎంసి కమిషనర్ శరత్ చంద్ర, డి ఈ యాదయ్య, కార్పొరేటర్ లు తలారి చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, షాపురం శ్రీనాథ్ రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, బుర్ర భూపాల్ గౌడ్, నిఖిల సంగారెడ్డి, ప్రశాంత్ నాయక్, అస్లంబిన్, ముద్దం రాము, ఆసియా కాజా, షాపురం పుష్ప శ్రీనివాస్ రెడ్డి, గోకరి శ్రీ లతా సురేష్ గౌడ్, నాయకులు ముత్తరాజ్, డప్పు నవీన్ కుమార్, గోపాల్ ముదిరాజ్, టింకు రెడ్డి, ఫాసి, నాగుల నరేందర్, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో పుస్తకాల దందా....

★జీవో నెంబర్ 1కు విరుద్ధంగా పుస్తకాల విక్రయం

★యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్న ఎంఈఓ






చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 15)ఃచేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో పుస్తకాల దందా నడిపిస్తున్నారని చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మండిపడ్డారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జీవో నెంబర్ 1 విరుద్ధంగా వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేస్తుంటే పాఠశాల యాజమాన్యం దురుసుగా వ్యవహరించారని, ఎవరికి పిర్యాదు చేసుకుంటారో చేసుకోండి పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తామని కరాకండిగా యాజమాన్యం చెప్తున్నారని విమర్శించారు. స్థానిక ఎంఈఓ అక్బర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే తాను 3 గంటలకు వస్తానని పాఠశాల యాజమాన్యంతో కలిసి మాట్లాడదామని ఎంఈఓ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంఈఓ అక్బర్ ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ విద్యా వ్యాపారానికి కృషి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంచార్జి ఎంఈఓ అక్బర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి పుస్తకాలు విక్రయిస్తున్న వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో చేవెళ్ల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యారస్తులకు నష్టం చేయకండి: స్పీకర్ ఆదేశం

## కలెక్టర్,డిఎస్పీ,డి.ఎంలకు సూచించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్.

మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్15) చిన్న,చితక వ్యాపారాలు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు నష్టం చేయకూడదీ వారి,వారి వస్తువులను ఏలాంటినష్టం వాటిళ్ల కూడదనీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ కలెక్టర్,డీఎస్పీ,ఆర్టీసీ డి.ఎంల ఆదేశించగా జేసీసీబిలను అధికారులు పంపించారు.అప్పటికే కొందరు తమ తమ సామాన్లను రొడ్డు వేసుకున్నారు.షెడ్ల రుకులు ఆత్రూతగా తొలిగించుకోవడంతో కొంత ఆస్తీ నష్టం వాటిల్లిందనీ కొందరు వ్యాపారులు తెలిపారు.జేసీబీలతో ఎలా తొలగిస్తారనీ స్పీకర్ డిఎస్పీ,డిఎంలను ప్రశింగా జెసిబీలతో తొలగించ లేదదనీ వ్యాపారస్తులే స్వయంగా తొలగించుకున్నారనీ అధికారులు చల్లటి సమాదానాని ఇచ్చారు.నాయకులు ఎం రామేశ్వర్, ఖలీమొద్దీన్‌పస్సీలు,దివాకర్, మాట్లాడుతూ చిరు వ్యాపురుల వస్తులకు నష్టం వాటిల్లకుండా వారి వారి షెడ్లను తొలగించు కోవడానికిఓ వారం రోజులు గడువు ఇవ్వాలనీడిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి,ఆర్టీసీ డిఎం భిక్షునాయక్, సిఐఆంజ నేయులులక స్పీకర్ ఆదేశించిన ట్లు వారు తెలిపారు.నాయకుల సూచనల మెరకు వారం రోజలు తమయం ఇచవ్వడానికి అధికారులు అంగీకరించారు.



అధికారులతో మాట్లాడుతున్న నాయకలు

టెండర్ల సమయంలో కూడ చిరు వ్యాపురలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మిగత వారికిఇవ్వాలనీ రామేశ్వర్, ఖలీమొద్దీన్, ఫస్సీ, దివాకర్‌లు కోరగా గ్రామ పెద్దల ఆద్వర్యంలోనే న్యాయం చేస్తామనీ ఆర్టీసీ డిఎం భిక్షునాయక్ తెలిపారు.

**మా భూమిపై ఆర్టీసీ అధికారుల ఆధిపత్యం ఏమిటి;**

ఆర్టీసీ బస్టాండు నిర్మాణం మా భూమిలో అక్రమంగా నిర్మించారనీ ఆర్టీ సీ అధికారుల ఆధిపత్యం ఏమిటనీ తలారి రామయ్య కుటింబికులు ప్రశించారు.3-00 ఎకరాల పట్టా భూమి మాది అంటూ గత కొంత కాలం నుండి తలారి రామయ్య కుటింబికులు కొర్టులో ధావా వేసినట్లు తెలిపారు.

# కాలం చెల్లిన ట్యాబ్లెట్లు ఇచ్చారు

● ఎఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి ● పెండ్లిమడుగు గ్రామస్తులు ● విచారణ జరిపాం..నిజం ఉంటే చర్యలు తీసుకుంటాం ● డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్



విచారణ చేస్తున్న అధికారులు.

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 15)ః కాలం చెల్లిన ట్యాబ్లెట్లు ఇచ్చిన తమప్రాణాలతో చెలగాటం ఆడిన ఎఎన్ఎం మల్లమ్మపై చర్యలు తీసుకోవాలని పెండ్లిమడుగు గ్రామస్తులు పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని పెండ్లిమడుగు గ్రామంలో ఎన్ఎన్ఎం మల్లమ్మ గ్రామంలోని కొందరికి ట్యాబ్లెట్లు ఇచ్చింది. వాటిని గ్రామస్తులు గమనించగా కాలం చెల్లినవిగా గమనించారు. గత 2023 సంవత్సరంలో వాటి గడువు పూర్తి అయ్యిందని, వాటినే గ్రామంలోని రోగులకు ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో మందులపై అవగాహన లేని వ్యక్తులు వాటిని వాడితే ప్రాణాలకే ముప్పు వస్తుందని మండిపడ్డారు. తెలిసిన తెలియని ఎఎన్ఎంలు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. తమకు కాలం చెల్లిన మందులను ఇచ్చిన ఎఎన్ఎంపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**★స్పందించిన డిఎంఎచ్ఓ పల్వాన్ కుమార్....విచారణకు ఆదేశం..**

పెండ్లిమడుగు గ్రామంలో నకిలి ట్యాబ్లెట్లు ఇచ్చారని సోషల్ మీడియాలో వచ్చిన వార్తకు డిఎంఎచ్ఓ పల్వాన్ కుమార్ స్పందించారు. ఆ ఘటన పై పూర్తి విచారణ జరపాలని డిప్యూటీ డిఎంఎచ్ జీవరాజుకు ఆదేశించారు.డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ ఆదేశాలతో డిప్యూటి డిఎంహెచ్ఓ జీవరాజు,డాక్టర్ సృజన విచారణ జరిపి నివేదికను డిఎంహెచ్ఓకు అందజేశారు.

# పది లక్షల కంచే పది రోజులు కూడా లేదు

– కంచె తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి : కుండా భానుచందర్



మాయమైన నీలం చెరువు చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ఫోటో

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 15) : గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని నీలం చెరువు చుట్టుపక్కల రూ. పది లక్షలతో ఏర్పాటు చేసిన కంచెను పది రోజులకే మాయమైందని గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన కుండా భానుచందర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కుండ భానుచందర్ మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి పురపాల సంఘం పరిధిలో ఆరు చెరువులు ఉండగా అందులో నీలం చెరువు ప్రధానమైనదని 5.32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువుకు కొన్ని సంవత్సరాల చరిత్ర ఉందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే నీలం చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం కొరకు మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు రూ. పది లక్షల నిధులతో పనులు ప్రారంభించారు. కానీ పనులు ప్రారంభించి నీలం చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన కంచె పది రోజులకే మాయమైందని అన్నారు. ఇప్పటికైనా మాయమైన కంచెను తిరిగి ఏర్పాటు చేయకపోయినా కంచెను మాయం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోకపోయినా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం





నీలం చెరువు చుట్టుపక్కల ఫెన్సింగ్ పనులు ప్రారంభిస్తున్నట్లు ఏర్పాటు చేసిన శిలాఫలకం

# భాషా పండితుల సమిష్టి విజయం

## వికారాబాద్ ఆర్యుపిపిటి జిల్లా కార్యదర్శి రాజశేఖర్.



వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్15)ఃకొన్ని సంవత్సరాలుగా పదోన్నతులు లేకుండా పనిచేస్తున్న భాషా పండితులకు సుప్రీంకోర్టు తీర్పు ఊరటనిచ్చిందని, ఆర్యుపిటి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ల, ప్రధాన కార్యదర్శి కాంతి కృష్ణ ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లి విజయం సాధించడం జరిగిందని వికారాబాద్ ఆర్యుపిపిటి జిల్లా కార్యదర్శి రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోన్నతులో భాష పండితులతో కలిపి ఉమ్మడిగా ఇవ్వాలని ఎస్జీటీలు వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు. దీంతో రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతులు స్కూల్ అసిస్టెంట్లు భాషల పోస్టుల్లో భాషా పండితులకే అవకాశం కల్పిస్తూ గత ప్రభుత్వం అనేక జీవోలను ఇచ్చిందని చెప్పారు. అవన్ని సంపూర్ణం లేక హైకోర్టు సూచనలతో సవరణ జీవం ఇచ్చిందని, వీటిని సవాలు చేస్తూ ఎస్జీటీలు హైకోర్టును ఆశ్రయించగా ఇక్కడి డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి అనుకూలంగా వారి కేసు కొట్టివేసిందని చెప్పారు. దీనిని సవాలు చేస్తూ ఎస్జీటీలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా శనివారం వారి కేసు అక్కడ కొట్టి వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ న్యాయవాదులు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వానిది భాషా పండితులందరికి భాషా పండితుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ అధికారులకు సంఘ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిన్ననాటి స్నేహితులు

● డాక్టర్ రవీందర్ రావు, రాఘవేందర్ రావు

● జుంటుపల్లి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి



డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను సన్మానిస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 15)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన చిన్ననాటి స్నేహితులు డాక్టర్ రవీందర్ రావు, రాఘవేందర్ రావు జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని దేవాలయ శాశ్వత ధర్మకర్తలు ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాఘవేంద్రరావు డాక్టర్ రవీందర్ రావు దేశ్‌ముఖ్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని నివాసంలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క చిన్నప్పటి నుంచి స్నేహితులు వారు జుంటుపల్లిలోని తమ నివాసంలో పక్షం రోజులు బస చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల చుట్టు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలి

**లింగంపల్లి గ్రామస్తులు**



నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (జూన్ 15)ః నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఓపెన్ ప్లాట్‌లోని పిచ్చి మొక్కలు ముళ్ళ చెట్లు గుంపులు గుంపులుగా పెరిగాయని వాటిని వెంటనే తొలగించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో విష సర్పాలు ఇండ్లలోనికి వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. ఈ విషయం గ్రామ కార్యదర్శిచి దృష్టికి కూడా తేసుకెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాభోదన ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-15) : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎంపీపీ ఏకరూప దుస్తువులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన నాణ్యమైన విద్యాభోదన జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు ఇప్పటికే విద్యాశాఖ అధికారులు సీఎం చర్చించారన్నారు. త్వరలోనే గ్రామీణ స్థాయి నుంచి నాణ్యమైన విద్యాభోదన జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ విద్యాభోదనను పూర్థిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా సీఎం ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే దేశం ముందుకెళ్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవుకోవాలన్నారు. చదువుకుంటేనే జీవితం ఉన్నతంగా ఉంటుందన్నారు. చదువు ప్రాముఖ్యతను తల్లిదండ్రులు తెలుసుకొని వారి పిల్లలకు తప్పనిసరిగా అక్షరాభ్యాసం చేయిస్తేనే దేశం సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తుందన్నారు. బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అక్షరాస్యత శాతం పెరగకపోతే దేశం అభివృద్ధిలో వెనుకబడిపోతుందన్నారు. చదువుకుంటే విజ్ఞానం పెరిగి మంచి చెడు విచక్షణ బొదపడుతుందన్నారు. చదువు జీవిత పాఠాల్ని నేర్పిస్తుందన్నారు. చదువుకుంటే ఈ ప్రపంచంలో ఎక్కడైనా ఎలాగైనా బ్రతకవచ్చు అన్నారు. దేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటిపడాలంటే ప్రతి చిన్నారి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. చదువు మనిషి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయులు డ్రాఫౌట్స్ లేకుండా చూసుకొని విధ్యార్థులకు నాణ్యమైన విద్యాభోదన చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా, ఎంఈఓ వెంకట్ రెడ్డి, పాఠశాల ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పాఠశాలల అభివృద్ధికి చొరవ

**మేయర్, డిప్యూటీ మేయర్‌లు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చొరవతో పని చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పాఠశాలలను అభివృద్ధి చేస్తామని వివరించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, యూనిఫాంలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, భూపాల్‌గౌడ్, సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్, రాజిరెడ్డి, టింకురెడ్డి, సంగారెడ్డి, ఖాజా, సందీప్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**బీజేఎంసీ ఏడవ డివిజన్‌లో ప్రజలు ఇబ్బందులు పడకుండా**

## బక్రీద్ వేడుకలు జరుపుకోవాలి

**కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బక్రీద్ వేడుకలను సంతోషంగా నిర్వహించుకోవాలని ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం ఈ మేరకు డివిజన్ పరిధిలోని ప్రార్థన స్థలాల వద్ద సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు బక్రీద్ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి వేదవల్లి వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం



కందుకూరు, మేజర్ న్యూస్ ( జూన్ 15):బ్లడ్ కాన్సర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న చిన్నారి వేదవల్లికి యువజన సంఘం సభ్యులు 20 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఎల్బీనగర్ కు చెందిన రఘు,మంజుల రెండవ కుమార్తె వేదవల్లి కి 2022 సంవత్సరం బ్లడ్ క్యాన్సర్ బయట పడింది. దీంతో ప్రముఖ క్యాన్సర్ ఆసుపత్రులలో చికిత్సకు సుమారు రూ. 55 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో ప్రభుత్వం నుంచి రూ. 5 లక్షల రూపాయల ఎల్ ఓసి అందించారు. చిన్నారి ఆరోగ్య ఖర్చులకు కందుకూరు మండలంలోని అగర్ మియా గూడ గ్రామ యువజన సంఘం సభ్యులు ముందుకు వచ్చి 20 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. గ్రామ యువ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఏ. శ్రీకాంత్ రెడ్డి, కె. అనిల్ రెడ్డి,ఏ. వెంకటేష్, జి. కిరణ్ కుమార్ రెడ్డి, ఈ. దిలీప్ రెడ్డి,ఈ. కిరణ్ కుమార్ రెడ్డి, ఎల్. శ్రీధర్ రెడ్డి, దేవేందర్, దినేష్ పాల్గొన్నారు.

## నోముల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 15) : మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ నవనీత, ఉపాధ్యాయులు బాలు నాయక్, ఐలయ్య, అంగన్వాడీ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 15): తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 63వ జన్మదిన వేడుకలు నాయకులు, అభిమానుల మధ్య వైభవంగా జరిగాయి. భట్టి జన్మదిన వేడుకలు పురస్క రిం చుకొని ప్రజా భవన్ లో శని వారం రంగారెడ్డి జిల్లా పరిషత్ జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు పరిపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సిలర్ యాదగిరి జన్మదిన వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 15):జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడమల యాదగిరి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ పుట్టినరోజు సందర్భంగా జల్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తన సొంత నిధులతో 280 స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కౌన్సిలర్ యాదగిరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. జల్ పల్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేద,మధ్యతరగతులకు చెందిన వారే ఎక్కువగా ఉంటారని,కావున తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఉచిత బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాయకులు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కౌన్సిలర్ కే లక్ష్మీ నారాయణ, మస్నా రవికుమార్, వై సుదర్శన్,వై నరసింహ, వై రామారావు, నవీన్ గౌడ్, ఎండి సాదిక్,నవాజ్, సలీం, కే వెంకటేష్ గౌడ్, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## మిషన్ భగీరథపై ఇంటింటా సర్వే

★ ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్న సిబ్బంది ★ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 15) : మంచాల గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ పథకం నీళ్లు వస్తున్నాయా లేదా అనేది సర్వే చేస్తున్నట్లు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి సమయానికి నీళ్లు వస్తున్నాయా లేదా అనేది ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : మున్సిపల్‌కమిషనర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : నార్సింగి మున్సిపాలిటీ బక్రీద్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ కమిషనర్ అన్నారు. బక్రీద్ పండుగ అనంతరం వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని 8, 9, 17 వార్డులకు 9603458256, 6,7,16 వార్డులకు 9849 808351, 10, 15, 18 వార్డులలో 8179035438, 3,4,5,14 వార్డులకు 9705414716, 11,13 వార్డులకు 9966126092, 12 వార్డుకు 9666401090, 1 వవార్డు 9912370889, 2 వ వార్డు 9912081989 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు.




ప్రజాపాలన సేవ కేంద్రాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బాల శంకర్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మేజర్ న్యూస్, మంచాల

# అన్నోజిగూడ ఎన్‌టిపిసి చౌరస్తా వద్ద అండర పాస్ బ్రిడ్జి

## నిర్మాణానికి కృషి చేయాలని ఎంపి ఈటెలకు వినతి



ఈటెల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 15) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్‌టిపిసి చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు, నాయకులు శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలనడంతో పాటు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వత జాతీయ రహదారికి ఇరువైపుల అన్నోగూడలో ఎన్నో కాలనీలు విస్తరించాయని, ఇందులో 20వేలకు పైగా జనాభ నివాసం ఉంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నోజిగూడ సమీపంలో వికలాంగుల కాలనీ ఉండడం వారు ఎన్‌టిపిసి చౌరస్తా వద్ద నగరానికి ఉద్యోగాల నిమిత్తం, వివిధ పనుల నిమిత్తం జాతీయ రహదారి దాటడానికి వికలాంగులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రోడ్డు దాటుతున్న క్రమంలో ఎంతో మంది ప్రమాధాలకు గురై ప్రాణాలు వదిలిన సంఘటనలు చాలా ఉన్నాయని గుర్తు చేశారు. పెద్ద మనస్సుతో మున్సిపాలిటీ అభివృద్ధికి, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటీ బాల్‌రెడ్డి, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బవతి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలువండి

## పల్లవి మోడల్ స్కూల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు





మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 15): రక్తదానం చేసి ప్రాణ దాత లుగా నిలువాలని పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తనూజ, డైరెక్టర్ - సుశీల అభివర్ణించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం నేపథ్యంలో శనివారం బోడుప్పల్లోని పల్లవి మోడల్ స్కూల్ ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ రక్తదానం సాటి మనిషి ప్రాణాలు నిలబెట డమే గాకుండా దాతల సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగరమని అన్నారు. రక్తదానంపై అనేక మందికి బలహీన పడతామని, హాని కలుగుతుందనే పలు అపోహలు ఉన్నాయని.. ఇందులో ఎంత మాత్రం నిజం లేదని ఇటువంటి భయాలు, అపోహలు వీడాలని వారు సూచించారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్త దానం చేయవచ్చని, మన శరీరంలో ఈ గడువులోపు కొత్త రక కణాలు ఉత్పత్తి అవ్ుతాయ ున్న నిపుణులు తెలిపిన నగ్న సత్యాన్ని దాతలు గుర్తెరగాలని తెలిపారు. రక్తదానం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు రక్తం అవసరమైన వారికి రెండవ జీవితం ఇచ్చిన అనుభూతి, ఇతరుల ప్రాణాలు నిలబెట్టామన్న సంతృప్తి కలుగుతుందని, శారీరక, మానసిక ఆరోగ్యం, రోగ నిరోదక శక్తి ఇనుమడిస్తుందని వివరించారు. రక్తదానం ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలన్నారు. ఈ శిభిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధితో భాదపడుతున్న చిన్నారులకు అందజేస్తామని తెలిపారు. శిభిరంలో రక్తదానం చేసినవారికి ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రశంసా పత్రాలను అందజేశారు. శిభిరంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది రక్త దానం చేశారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించి మహిళా మోర్చా

## జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి దంపతులు



కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 15): బిజెపి పార్లమెంటు అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించినా సందర్భంగా శనివారం వారి నివాసంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి దంపతులు, కుల్కచర్ల మండల నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కులకచర్ల మండలంలో చాలామంది కార్యకర్తలు నాయకులు నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినందుకు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, యువమోర్చా పరిగి అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు, నరసింహారెడ్డి, మండల కోశాధికారి కాటన్ పల్లి మహిపాల్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయినీ భీమయ్య, మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి, రెడ్డి రవిచందర్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చీపిరి బచ్చయ్య, జక్కపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపురులను రొడ్డునేసిన ఆర్టీసీ అధికారులు

## రోడ్లపై సామాన్లు వేసుకున్న చిరు వ్యాపారులు

● 25 కుటుంబాలు రొడ్డుపాలు ● బోరుమన్న వ్యాపారులు



జేసీభీలతో షెడ్ల తొలగింపు

మర్పల్లి మేజర్‌న్యూస్ (జూన్15)ఆర్టీ సీ ప్రాంగణంలో తమ అను మతి లేకుండా షెడ్లు నిర్మించుకుని వ్యాపారాలు చేస్తూన్నారంటూ ఆర్టీసీ అధికారులు ఏకంగా చిరువ్యాపారాల షాపులను జేసీభీలతో షెడ్లను తొలగించగా వ్యాపారస్తులు భయంతో తమ,తమ సామాన్లను ఆత్రూత్రగా రొడ్డు పై వేసుకుని భావురుమన్నారు.మర్పల్లి మండల కేంద్రంలో గత కొన్నేండ్ల నుండి బస్టాండు ఆవరణలో రొడ్డుకు ఓ ప్రక్కల చిన్న షెడ్లను నిర్మించుకుని చిరు వ్యాపారాలు చేస్తూ తమ జీవనం కొనసాగిస్తూన్నారు.ఆర్టీసీ అధికారులు టెండర్లను వేయగా వీరు సైతం పాల్గోని తమకు .రిగే వ్యారాన్ని బట్టి టెండర్లు వేయగా మాకు లాభ సాటిగా లేదంటూ ఆర్టీసీ అధికారులు శనివారము జేసీభీల సాయంతోపోలీసు ల భారిబందో బస్తుతో షెడ్లను తొలగించ బయందోళనకు గురైన ఆ చిరు వ్యాపురులు తమ తమ వస్తువులను తీసుకుని రొడ్డుపైన వేసుకున్నారు. షాపులను తొలగించడంతో 25 కుటుంబాలు రొడ్డున పడ్డాయనీ తము ఏలా ప్యాపారంచేసుకోవాలంటూ అప్పటికప్పుడు షాపులు ఎక్కడ లబ్యమవుతా యంటూ చిరు వ్యాపారస్తులులభో దిబో మన్నారు.



సామాన్లను రొడ్డుపై వేస్తున్న వ్యాపారులు

# ప్రశాంత వాతావరణలో బక్రీద్‌పండుగను జరుపుకోవాలి

## వికారాబాద్ సీఐ నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నాగరాజు

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 15): ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని వికారాబాద్ సీఐ నాగరాజు పేర్కొన్నారు. శనివారం ముస్లిం మత పెద్దలతో వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్భంగా అందరు పోలీస్ అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. బక్రీద్ పండుగలో ఉపయోగించే జంతువులకు ఖచ్చితంగా ఫిట్ ఫర్ స్లాటరింగ్ సర్టిఫికెట్ కల్గి ఉండాలన్నారు. ఆ పరిస్థితులలో ఆవులు, లేగ దూడలను ఉపయోగించవదని తెలిపారు. పోలీస్‌లు తెలిపిన సలహాలు, సూచనలు పాటిస్తూ వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి శాంతి భద్రతలకు విఘతం కలగకుండా పోలీస్ అధికారులకు సహకరించాలని కోరారు.

# ఘనంగా ఉర్సు ఉత్సవాలు



దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 15): హజ్రత్ షేక్ జబెర్ బిన్ అహ్మద్ అస్రారుల్ హక్ ఖాద్రి 29వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ నెల 13 నుంచి ప్రారంభమైన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున కొడంగల్ పట్టణ శివారులోని షెక్ పహాడి దర్గాలో దర్గా కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, హాఫీజ్ అబ్దుల్ కరీం, షేక్ ఆదిల్ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గకు చెందిన జిలానిపాష, యాద్గీర్‌కు చెందిన మొహ్మద్ హుసేన్, మైనారిటీ నాయకులు ఆసిఫ్‌ఖాన్, ఖైరత్ అలీ ఖాద్రి, సయ్యద్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# చన్‌గోముల్ పీహెచ్‌సిని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 15): గ్రామీణ ప్రాంత ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చన్గోముల్ పీహెచ్సీ ని సందర్శించే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం
16 జూన్ 2024

## మాడ్గుల జడ్‌పిహెచ్ఎస్‌లో ఘనంగా జయశంకర్ బడిబాట



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 15): మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మండలపరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, నోడల్ ఆఫీసర్‌గా ఎంపికైన ఇర్విన్ జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల నోడల్ ఆఫీసర్లు, పిఆర్‌టియు, టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయసంఘాల మండల అధ్యక్షులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సమకూర్చబడ్డ ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌లను ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిపి పద్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు ఎం. దేవయ్య, పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం మండల అధ్యక్షులు వి. వెంకట్‌రాంరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రామకృష్ణ, మురళి, జ్యోత్స్న, సరస్వతీ, జ్యోతి, వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌లో విద్యార్థులకు సన్మానం



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 15): ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వీఆర్4యు అనే ట్రస్టు ద్వారా సన్మానం నిర్వహించారు. మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణతను సాధించిన డి. కుశ్వంత్, ఎస్.భార్గవి, ఎం.మిర్యాని, పి.చక్రిక, ఎన్.శిరీష, వై. ప్రవీణ్‌కుమార్‌కి ట్రస్టు ఆధ్వర్యంలో మెమోంటోలు, నగదు బహుమతుల తో పాటు, భగ వద్గీతను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ బిఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు సన్మానం నిర్వహించారు. అనంతరం ప్రసిడెంట్ బి. బాపూజీ, సెక్రటరీ డిఎస్ ఆర్ దాస్ మాట్లాడుతూ గ్రూప్ నేత ఎనిమిదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిసోందని, ఇతర సామాజిక కార్యక్రమాలతో పాటు ప్రతిభి కనబర్చిన విద్యార్థులకు సాయం చేయడమే గ్రూప్ దార్శనికమన్నారు. అనంతరం డి. కుశ్వంత్ రూ. 50వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధాయులు నిరంజన్, గ్రూప్ సభ్యులు రొక్కంకుమార్‌రావు, సాంబశివరావు, ప్రదీప్‌రావు, పిఎస్‌వి. కుమార్, కన్నయ్య, నాగేంద్రరావు, విజయలక్ష్మి, హ ల్దర్, రంగాచారి, కె.ఎల్ గుప్తా, నాగభూషణం, అడ్ల రాంబాబు, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విధ్య

### పాఠశాల చైర్మెన్ పెరుమాండ్ల లలితమ్మ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 15) : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విధ్య అందుతుందని, బడి బయట పిల్లలను బడిలో చేర్పించి వారి ఉన్నత భవిషత్‌కు బాటలు వేయాలని జడ్పీఎచ్ఎస్ ఉన్నత పాఠశాల చైర్మెన్ పెరుమాండ్ల లలితమ్మ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాటలో భాగంగా విద్యార్థి, విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ లలితమ్మ మాట్లాడుతూ బడి బయట పిల్లలను బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలియజేస్తు మండల కేంద్రంలోని జడ్పీఎచ్ఎస్ పాఠశాలలో ఉన్నత విద్య కోసం అడ్మిషన్లు జరుగుతున్నాయి. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అత్యుత్తమైన ఉపాధ్యాయులు, ఉచిత భోజనం మొదలగు మౌలికవసతులు కల్గిన ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, మహిళా సంఘం సిబ్బంది, సిసి రాములు, నరసింహ, చెన్నమ్మ, మానస, సౌమ్య, స్థానిక నాయకులు తిరుపతయ్య తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ: పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (జూన్ 15): విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని: బి జె యం సి డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలోనీ హైదర్షాకోట్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ , డిప్యూటి మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి హజరయ్యరు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల చదువుకునే విద్యార్థులు మంచి ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. అలాంటి విద్యార్థులకు ఉన్నత చదువులకు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కు చాలా మంచిగా విద్యను బోధిస్తున్నారని అన్నారు. అనంతరం నూతనంగా చేరిన 1వ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, యూనిఫాం అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు చంద్ర శేఖర్, రవీందర్ రెడ్డి, అస్లాం బిన్ అబ్దుల్లా, భూపాల్ గౌడ్ సీనియర్ నాయకులు ప్రేమ్ గౌడ్, రాజిరెడ్డి, టింకు రెడ్డి, సంగారెడ్డి, ఖాజా, సందీప్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ఉపముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 15) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ, విధ్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జనహృదయ నేతా, పేదలపెన్నిది, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ, విధ్యుత్‌శాఖ మంత్రివర్యులు భట్టి వ్కిమార్కకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు, భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ఇవ్వాలని వారు కోరుకుంటు, కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకంటు ఒక ప్రత్యేక హోదాను కల్పించుకొని ప్రజలకు ఎన్నో సేవలందిస్తున్న భట్టి విక్రమార్క లాంటి మంచి మనిషి మరేన్నో జన్మదినవేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కాసాన్ సేల్ నాయకులు మోహన్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జి అజీమ్, మైనార్టీ మండల అద్యాక్షులు ఆరీఫ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యాక్షులు రమేష్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు తుమ్మ నర్సింహ్మా, బోళ్ళ యాదగిరి, శ్రీను, మైసయ్య, రఘు తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఘనంగా సన్మానం



కేశంపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 15) : కేశంపేట మండల పరిధి లోని లింగందాన బి ఆర్ ఎస్ నాయకులు శనివారం మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎం ఎల్ సి గా గెలుపొందిన, ఎన్. నవీన్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన లింగందన గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, షాద్ నగర్ మర్కెట్ కమిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ వర్కలా లక్ష్మి నారాయణ గౌడ్, టీఆర్ఎస్ గ్రామ అద్యక్షులు నాగిళ్ల చిన్న రామస్వామి, నవీన్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగలి భాస్కర్, తిరుపతి రెడ్డి, నాగిల్ల కృష్ణ , పంది శ్రీనివాస్ రెడ్డి, భిష నరసింహారెడ్డి నాగిల్ల బాలయ్య, నాగిల్ల చిన్న బాలయ్య, గొడుగు చిన్న రాములు, సత్యనారాయణ రెడ్డి, నాగిళ్ల జంగయ్య, మంగలి శ్రీను, ప్రభాకర్, లింగం, ఇస్తారి, మౌలానా, రామ్ రెడ్డి,రాజశేఖర్, రాఘవేందర్, అంజి, భీమయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## టీజీ మోడల్ స్కూల్‌లో టీచర్ పోస్టులకు దరకాస్తుల స్వీకరణ

శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : తెలంగాణ మోడల్ స్కూల్ పాల్‌మాకులలో టీచర్ పోస్టుల కోసం దరకాస్తులు ఆహ్వానిస్తున్నారు. జూనియర్ కాలేజీలో ఒక గంట పీరియడ్ ఆధారంగా హెచ్‌బీటీ కింద 182=00 రూపాయల చొప్పున 100 పీరియడ్లకు 18,200=00 రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. కవాల్సిన పోస్టులు 1,హెచ్‌బీటీ కెమిస్ట్రీ, 2, మాత్స్ పీజీటీ, తెలుగు పీజీటీ ఈ పోస్టులకు సరైన అర్హత ఎమ్మెస్సీ కెమిస్ట్రీ బీఈడీ, ఎమ్మెస్సీ మాత్స్ బీఈడీ, ఎంఏ తెలుగు బీఈడీ గల వారు దరకాస్తులు చేసుకోవచ్చు. ఈ అర్హతలు కల్గిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభ్యర్థులకు డెమో తరగతులు నిర్వహించి పాఠశాల కమిటీకి ఎంపిక చేయబడుతుంది. ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలిక ప్రాతిప్రదికన మాత్రమే తీసుకోబడుతుంది. అర్హత కల్గిన వారు పాల్మాకుల్ మాఓడల్ పాఠశాలలో దరకాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు విష్ణుప్రియ తెలిపారు.

# ఇష్టపడి చదవండి -గౌరవంగా తల ఎత్తుకొని జీవించండి

**- ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ -ఎమ్మెల్యే శంకర్ - బడిబాటలో విద్యార్థులకు అక్షరాభ్యాసం- పాఠ్యపుస్తకాలు అందజేత**



కేశంపేట్ మేజర్ న్యూస్ (జూన్ 15) : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని సమాజంలో తలెత్తుకొని బ్రతకగలుగుతార ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డితో కలిసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా విద్యాలయాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గతంలో మేము చదువుకునేటప్పుడు ఎలాంటి వసతులు లేనప్పటికీ కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి చదువుకునే వాళ్ళమని నేడు ప్రభుత్వం పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలో కొన్ని పాఠశాలలో పదవ తరగతిలో జీరో రిజల్ట్ రావడం సరికాదన్నారు.పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే ఒక్క ప్రభుత్వంతోనే కాకుండా అధికారులు, రాజకీయ నాయకుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్, చప్రాసి పనులు నిర్వహిస్తున్న వారు ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందలేదని,సంవత్సరాల తరబడి పాఠశాలల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వారి సమస్యల పైన అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. కొత్తపేట గ్రామ పాఠశాలల అభివృద్ధి కోసం గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ కుటుంబం ఎంతో కృషి చేసిందని తెలిపారు.మీకు నచ్చిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నందున పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీటీసీ పసుల మల్లేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరు జగదీశ్వర్, మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ,సురేష్ రెడ్డి, అంజయ్య విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



దోమ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనసూయమ్మ

దోమ, మేజర్ న్యూస్ (జూన్ 15)ః దోమ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని దోమ మండల ఎంపీపీ పట్లోళ్ల అనసూయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించి పలు అంశాల పైన చర్చను కొనసాగించారు. అయితే సర్వసభ్య సమావేశానికి కొందరు అధికారులు హాజరు కాలేరు. ఇట్టి విషయంలో కొందరు ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులు హాజరవుతేనే ప్రజా సమస్యల పట్ల పరిష్కారం జరుగుతుందని అన్నారు. సమావేశం నిర్వహిస్తున్న సందర్భంలో బొంపల్లి మాజీ సర్పంచ్ కోళ్ళ సురేష్ సమావేశ ప్రాంగణంలోకి వచ్చి బొంపల్లి ఎంపీటీసీ రాములు మోసం చేసి ఎన్నికల్లో పాల్గొని గెలుపొందడం జరిగిందని అట్టి వ్యక్తికి ఏ విధంగా అనుమతిస్తారంటూ, అతనిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆందోళన చేపట్టారు. అనంతరం ఎంపిటిసిలను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మల్లేశం, కో ఆప్షన్ మెంబర్ ఖాజా పాషా, మండల అభివృద్ధి అధికారి మహేష్ బాబు, తాసిల్దార్ పురుషోత్తం, ఎంపీ ఓ సోమలింగం,రాములు నాయక్,ఎంపీటీసీ అనిత, ఆర్ రాములు,విజయ, లావణ్య నరసింహ చారి, నవాజ్ రెడ్డి, విజయ ఆంజనేయులు,జంగారెడ్డి,మాజీ సర్పంచులు, రాజు, కోళ్ల సురేష్, సొసైటీ డైరెక్టర్లు యాదవ రెడ్డి, జాకటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పి. రాఘవేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్,శాంతి కుమార్,రమేష్ గౌడ్, నీరటి శేఖర్,రాములు గౌడ్,శివకుమార్ గౌడ్, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోనికి ఒక న్యాయం... కమీషనర్ బంధువులకు ఒక న్యాయమా...!

- గుండ్లపోచంపల్లి కమీషనర్ బందువుల అక్రమ నిర్మాణం
- 240 గజాలలో ఐదంతస్తుల మేడ కదుతున్నా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- కమీషనర్ పేరు చెప్పి ఐదంతస్తుల నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి : కుండ భానుచందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 15) : గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో గల మైసమ్మగూడలో గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ పేరు చెప్పి ఐదంతస్తుల అక్రమ నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, కమిషనర్ కు ఒక న్యాయం పేద ప్రజలకు మరొక న్యాయమా అని గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో గల ఐదవ వార్డుకు చెందిన కుండా భానుచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదోడు 100 గజాలలో అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే వారి నిర్మాణంపై కూల్చివేతలు చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ కు సంబంధించిన బంధువులు 240 గజాలలో ఐదంతస్తుల మేడ కడుతున్నా, ఆ నిర్మాణానికి అనుమతులు లేకున్నా



కుండా భానుచందర్

సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిషనర్ పేరు చెప్పి అక్రమంగా ఐదంతస్తుల భవనం నిర్మిస్తున వారి పై చర్యలు తీసుకోవాలని కుండ భానుచందర్ కోరారు.



అనుమతికి మించి అక్రమంగా నిర్మిస్తున్న కమిషనర్ బంధువుల ఇంటి నిర్మాణం

# ప్రాణాపాయంలో స్నేహితులు సాయం

- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం
- పదో తరగతి పూర్వ విద్యార్థుల ఉదారత



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 15)ః
మండలం పరిధిలో జక్కెపల్లి గ్రామానికి చెందిన డక్కలి జగ్గప్ప కరాటే మాస్టర్‌గా ఉన్నారు. స్నేహితులు ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడి తమతో కలిసి చదువుకున్న మిత్రుడు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉంటే చలించి పోయారు. స్నేహితుని కుటుంభానికి ఆర్థిక చేయూతను అందించేందుకు చేయి చేయీ కలిపారు. స్నేహితుని కాపాడునేందుకు ఆర్థిక సాయం అందించి ఉదారతను ఆటుకున్న కుమారుడు బ్రూస్లీతో కలిసి బైకుపై తాండూరుకు వచ్చాడు. పనిముగించుకుని తిరిగి సొంత స్వగ్రామానికి బైకుపై బయల్దేరాడు. బైపాస్ రోడ్డు సమీపంలో ఎదురుగా కోడిగుడ్ల లోడ్‌తో వస్తున్న డీసీఎం బైకును ఢీ కొట్టింది. ఈప్రమాదంలో జగ్గప్పకు తీవ్రగాయాలయ్యాయి.

చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న జగ్గప్ప పదో తరగతి స్నేహితులు చలించిపోయారు. పూర్వ విద్యార్థులు కొంత మంది తోచిన సాయంను అందించాలని నిర్ణయించుకున్నారు. రూ. 11వేల నగదను సేకరించారు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న జగ్గప్ప కుటుంబాన్ని కలిసి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రాణాపాయంలో ఉన్న స్నేహితునికి కోసం వారు అందించిన సాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# టీజీ లా సెట్ 2024 153వ ర్యాంక్ సాధించిన హరి ప్రసాద్ రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 15)ః బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన పట్లోళ్ల.నర్సిరెడ్డి ,పి.సువర్ణ ల మూడవ కుమారుడు పట్లోళ్ల హరిప్రసాద్ రెడ్డి, ఖీఉ లాసెట్-2024 లో 153వ ర్యాంక్ ఘనత సాధించాడు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో నివసిస్తున్న పట్లలో నర్సిరెడ్డి మూడవ కుమారుడు హరి ప్రసాద్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ఓపెన్ క్యాటగిరిలో 153వ ర్యాంక్ సాధించడం పొట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముజాహిద్ పూర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 15)ః కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ సందాని గడ్డ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల చేత పలకలపై అక్షరాల దిద్దించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, చైర్మన్ సత్యమ్మ, ఉపాధ్యాయురాలు సుమ, వెంకటేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ కౌడే మహేష్‌జన్మదిన వేడుకలు

**– కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**



కాంగ్రెస్ పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆశీస్సులు తీసుకుంటున్న కౌడే మహేష్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 15): మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ జన్మదిన వేడుకలను నాయకులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం కౌడే మహేష్ కురుమ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు శాలువాలు కప్పి పూల బొకేలు జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలను తమ నివాసంలో కలుసుకొని ఆశీర్వాదాలు తీసుకోగా వారు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ పురపాలక సంఘం కౌన్సిలర్లు జాకెట్ దేవ, పెంజర్ల స్వామి యాదవ్, సముద్రం సాయి కుమార్, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, బత్తుల మధుకర్ యాదవ్, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం ఎన్ఎస్ యూఐ నాయకులు లవంగు రాకేష్ వంజరి, గుండ శ్రీధర్ కురుమ, యువ నాయకులు నర్సింగ్ కురుమ, మహ్మద్ ఇద్రీస్, పెంజర్ల సాయి కుమార్ యాదవ్, సయ్యద్ అఖిల్, శేఖర్ రెడ్డి, చింటులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆశీస్సులు తీసుకుంటున్న కౌడే మహేష్

# ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి
- ఆలయ నిర్మాణానికి 25వేల విరాళం




విరాళం అందిస్తున్న కుమ్మరి స్వామి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 15)ః
ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తండాలో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఆలయాల అభివృద్ధికి తమకు తోచిన విరాళం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రవిలాల్, బాల్య తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య కార్యక్రమల అమలులో మరింత సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్
- చన్గోముల్ పిహెచ్‌సిని తనిఖీ చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్



డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్15) : ఆరోగ్య కార్యక్రమల అమలులో మరింత సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ శనివారం జిల్లాలోని చన్గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమా ల ప్రగతిని సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన పీహెచ్‌సిలో ని ఫార్మసీ స్టోర్, ల్యాబోరెటరీ, ప్రసూతి వార్డ్, ఇన్ పేషెంట్ వార్డును పరిశీలిం చారు. పీహెచ్‌సి వైద్యాధికారి, సిబ్బందికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లాలో అమలు అవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వికారాబాద్ జిల్లా వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు లో రాష్ట్ర స్థాయిలో 5 స్థానంలో వున్నందుకు ప్రసంశిస్తూ ఇంకా సమర్ధవంతంగా పని చేసి జిల్లా ను ప్రథమ స్థానంలో నిలపాలని ఆదేశించారు. రవీంద్ర నాయక్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య డైరెక్టర్ హోదాలో జిల్లాలో మొదటిసారి వచ్చినందుకు డిఎం హెచ్ఓ డాక్టర్ పాల్వన్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ రివ్యూ మీటింగ్ లో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్, డాక్టర్ సాయిబాబా, డాక్టర్ రతన్ లాల్, డాక్టర్ బుచ్చి బాబు, డాక్టర్ నిరోష తదితరులు పాల్గొన్నారు.



.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్‌కు బొకే ఇస్తున్న డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్.

# విమాన ప్రయాణికులు మీ విలువైన వస్తువులు జాగ్రత్త

### శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : విమానాల్లో తరచూ సంచరిస్తు మహిళా ప్రయానికులే లక్ష్యంగా బంగారు ఆభరనాలు తస్కరిస్తున్న వ్యక్తిని శంషాబాద్ ఆర్జీఐ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి సుమారుగా ఒక కిలో బంగారాన్ని స్వాదీనం చేసుకున్నారు. శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతు... డిల్లీకి చెందిన రాజేష్ సింగ్ కపూర్ లనే వ్యక్తి జల్సాలకు అలవాటుపడి విమాన ప్రయానికులే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతునారు. 110 రోజుల్లో 200 సార్లు విమానాల్లో తిరుగుతు దొంగతనం చేస్తున్నార ని తెలిపారు. ఇతడు ముఖ్యంగా కనెక్టివిటీ విమానాల్లో ప్రయానించే ఒంటరి మహిళల్నే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్నారు. విమానం ఎన్నిక తర్వాత వెంబడి తీసుకెళ్లే బ్యాగులు, పక్కనే క్యాబినెట్‌లో భద్రపర్చిన బ్యాగుల పక్కనే బ్యాగులు పెట్టి వాష్‌రూంకి వెళ్లిన వెంబడి అక్కడి బ్యాగుల్లోంచి విలువైన బంగారు ఆభరణాలు తర వాటిని అతని బ్యాగుల్లో పెట్టుకోవడం చేస్తుంటాడన్నారు. తర్వాత విమానం దిగి పాస్ బ్రోకర్లకు అమ్మడం చేస్తుంటాడని అన్నారు. ఈ విధంగా ఆర్జీఐ పోలీస్టేషన్, రాచకొండ స్టేషన్ల పరిధిలో నిందితునిపై పది కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇతనికి సహకరిస్తున్న మరో వ్యక్తి పరారీల్లో వున్నాడన్నారు. నిదితుని వద్ద నుండి కిలో బంగారాన్ని స్వాదీనం చేసుకున్నామన్నారు. విమానాల్లో ప్రయానించే ప్రయానికులు మహిళలు తమ వెంబడి తెచ్చుకున్న వస్తువులు బ్యాకులు జాగ్రత్తగా చూసుకుంటు ప్రయాణం చేయాలని డీసీపీ నారాయణ రెడ్డి సూచించారు. నిదితునిపై కేసు నమోదుచేసి రిమాండుకు తరళించామన్నారు.

# మాదక ద్రవ్యాల మత్తులో యువత పడొద్దు



కీసర,మేజర్ న్యూస్(జూన్,15):మాదక ద్రవ్యాల మత్తులో పడి యువత బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దని రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ ఎ వెంకటయ్య అన్నారు. పోలీస్ ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య అధ్యక్షతన శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అహ్మద్గుడా పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో ఏర్పాటు చేసిన నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం (NDPS) 1985 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటయ్య మాట్లాడుతూ ...యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు. దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల వాడకంతో విచక్షణ కోల్పోతారని, ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియదని అన్నారు. డ్రగ్స్ మాఫియా యువతను టార్గెట్ చేసుకునే చాపకింద నీరులా తమ వ్యాపారాన్ని విస్తరిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు.

అనంతరం సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్‌లు మధు,హరి ప్రసాద్‌లు... మాట్లాడుతూ,



### ఇన్స్పెక్టర్ వెంకటయ్య

మాదకద్రవ్యాలకు అల వాటుపడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవ ద్దని యువతకు, విద్యార్తులకు సూచించారు. పౌరసమాజం భాగస్వామ్యంతోనే గ్రామాల్లో గంజాయ నిర్మూలన సాధ్యపడుతుందని,ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం తప్పనిసరన్నారు.

నిషేధిత గంజాయి, గుట్కా ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఓవైపు చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే మరోవైపు ప్రజానీకాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలను పోలీసుశాఖ చేవట్టిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు టోల్ - ఫ్రీ 1908, 8712671111 నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరు పేదల గుడిసెలు కాపాడండి

- ఎమ్మెల్యేకు విన్నవించిన సీపీఐ నాయకులు



కుంట్లూర్ భూదాన్ గుడిసెవాసుల గురుంచి ఎమ్మెల్యేకు వివరిస్తున్న సీపీఐ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-15) : పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూమిలో పేదలు వేసిన గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించకుండా కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారీ, అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఐ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విన్నవించారు. గత రెండు సంవత్సరాలుగా వేలాది మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. గత గురువారం రోజున రెవెన్యూ అధికారులు సుమారు 500 మంది పోలీస్ బలగాలతో జేసీబీలను తీసుకొని గుడిసెల ప్రాంతానికి చేరుకొని బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. ధౌర్జన్యంగా గుడిసెలను తొలగించేందుకు అధికారులు పూనుకోగా గుడిసెవాసులు ధైర్యంగా ప్రతిఘటించడంతో అధికారులు, పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిదని వారు ఎమ్మెల్యేకు సూచించారు. ప్రస్తుత ప్రభుత్వంతో మాట్లాడేందుకు తమకు అవకాశం ఇవ్వాలని అధికారులను కోరడంతో తమకు కొన్ని రోజుల పాటు సమయం ఇచ్చారని వివరించారు. ఎప్పడు వచ్చి అధికారులు తమ గుడిసెలను కూల్చుతారో తెలియక పేదలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. నిరుపేదల గుడిసెలను తొలగించకుండా ప్రభుత్వంతో మాట్లాడి గుడిసెవాసులందరికి పక్కా ఇండ్లు కట్టించేలా కృషి చేయాలని సీపీఐ నాయకులు ఎమ్మెల్యేను వేడుకున్నారు. కాగా ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గుడిసెలు కాపాడేందుకు తన వంతు సహాయం అందజేస్తానని భరోసా ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే,ను కలిసిన వారిలో సైదులు తదితరులు ఉన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 15):గత రాత్రి 13న దారుణంగా గుర్రం చెరువు సమీపంలో సమీర్ అనే యువకుడి హత్య కేసును బాలాపూర్ పోలీసులు చేదించారు. నిందితులను శనివారం బాలాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బాలాపూర్ ఇన్స్పెక్టర్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం. హఫీజ్ బాబా నగర్ కు చెందిన మహమ్మద్ సమీర్ (19) గురువారం అర్ధరాత్రి రాయల్ కాలనీ మసీద్ దగ్గర ఐదుగురు వ్యక్తులు మాట్లాడుతామని పిలిచి కత్తులతో దాడి చేసి పరారయ్యారు.విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలు సేకరించారు. మృతుని తండ్రి సయ్యద్ మునీర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, సీసీటీవీ కెమెరాల ఆధారాలతో ప్రత్యేక అందాలను ఏర్పాటు చేసి నిందితులని పట్టుకున్నారు.o1 గా ఉన్న వ్యక్తి,సమీర్ మధ్య మునుపటి గొడవలే కారణమని పోలీసులు తెలిపారు.వారి వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లు, ఒక యాక్టివా బండిని స్వాధీనం చేసుకున్నారు.o1) హైదరాబాద్ కంచన్బాగ్ హఫీజ్ బాబా నగర్ కు చెందిన ఎండి సోహెల్ వయస్సు 20 సంవత్సరాలు.o2) కంచన్బాగ్ హఫీజ్ బాబా నగర్ మహమ్మద్ అబ్దుల్ గౌస్ వయస్సు 20 సంవత్సరాలు,o3) కంచన్బాగ్ హఫీజ్ బాబా నగర్ ఎండి అర్బాజ్ గా గుర్తించి కోర్టులో హాజరు పరిచారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు

- ఆమనగల్లు మండలంలోని వివిధ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఇఓ సర్ధార్‌నాయక్
- ఉదయం 9-40 గంటలైన తెరుచుకోని రాంనుంతల పాఠశాల ఉపాధ్యాయురాలికి సంజాయిషి నోటీసు జారి
- వివిధ పాఠశాలలను సందర్శించి నోడల్ ఆఫీసర్‌గా ఎంపికైన ఉపాధ్యాయుడికి నియామక ఉత్తర్వు అందజేత
- విధుల పట్ల అలసత్వం వహించే ఉపాధ్యాయులైన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎంఇఓ





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 15): ప్రభుత్వ లక్ష్యాన్ని నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమనగల్లు మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్ హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం , విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులంతా అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. ఆమనగల్లు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల ప్రాథమిక, ప్రాథమీకోన్నత పాఠశాలలను శనివారం మండల విద్యాధికారి సర్ధార్ నాయక్ ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు మండలంలోని కోనాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ప్రార్థన కు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరుచేయబడ్డ పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందాయా లేదా అని ప్రధానోపాధ్యాయులు అహ్మద్‌ను అడుగగా విద్యార్థులందరికి ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు హెచ్.ఎం బదులిచ్చారు. అనంతరం ఉదయం 9గంటల 40నిమిషాలకు రాంనుంతల ప్రాథమిక పాఠశాలకు చేరుకోగా అక్కడ పాఠశాల తాళం వేసివున్న దృశ్యాన్ని చూసి ఎంఇఓ సర్ధార్‌నాయక్ వెంటనే ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు బి.స్వాతికి సంజాయిషి నోటీసు (మెమో ) జారీ చేశారు. అక్కడినుండి రాంనుంతల పెద్దతండా పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలను పాఠశాలలో జరిగే విద్యాబోధన విషయాలను పరిశీలించారు. తదుపరి రాంనుంతల గేట్‌తండా పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం భవిత కేంద్రంలో జరిగిన బాలికల సాధికారత కార్యక్రమంలో ఎంఇఓ సర్ధార్‌నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఆమన్‌గల్ జిహెచ్‌ఎమ్ పాండుకు మండల నూతన నోడల్ ఆఫీసర్‌గా ఎంపిడిఓ శ్రీకాంత్‌తో కలిసి ఎంఇఓ సర్ధార్‌నాయక్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆయా పాఠశాలలను సందర్శించిన సమయంలో ఎంఇఓ వెంట ఎమ్మార్సీలు, సిబ్బంది ఉన్నారు.

# చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం...

- కాలిన పోయిన డయాలసిస్ సెంటర్
- బయటకు పరుగులు తీసిన రోగులు, ఆసుపత్రి సిబ్బంది
- ఫైర్ ఎక్స్ విషర్ తో మంటలు ఆర్పిన సిబ్బంది







చేవెళ్ల మేజర్ న్యూస్, (జూన్ 15)ఃచేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం జరిగింది. రాత్రి 7:30 గంటల ప్రాంతంలోని షార్ట్ సర్క్యూట్ తో డయాలసిస్ సెంటర్లో మంటలు సంభవించాయి. పొగ, వాసన, మంటలు చూసిన సిబ్బంది ఆస్పత్రిలోని రోగులను బయటకు పంపించారు. సిబ్బంది కూడా బయటకు పరుగులు తీశారు. డయాలసిస్ సెంటర్ కు తాళం వేసి ఉండడంతో మంటలు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని పోలీస్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. అంతలోపే డయాలసిస్ సెంటర్ ఇంచార్జ్ వచ్చి ఫైర్ ఎక్స్ విషర్ మిషన్ తో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. ఫైర్ సిబ్బంది మిగతా మంటలను ఆర్పి వేశారు. అప్పటికే ఆసుపత్రిలోని ఫైల్స్, డయాలసిస్ వైద్య పరికరాలు కాలిపోయయి. విద్యుత్ అధికారులు ఆసుపత్రికి చేరుకొని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. పూర్తిగా ఆసుపత్రిలోగల డయాలసిస్ సెంటర్ లోని మంటలు అదుపు చేయడం జరిగింది. ఎస్సై ప్రదీప్ కుమార్ తన సిబ్బందితో ఆసుపత్రికి చేరుకొని షార్ట్ సర్క్యూట్ సంబంధించిన వివరాలను తెలుసుకొని పరిస్థితిని సమీక్షించారు. ఫైర్ జరిగిన సమయంలో కాన్పు నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలు, పలువురు బాలింతలు కొంతమంది ఇన్ పేషెంట్స్ ఉన్నారు. ఆస్పత్రిలో కరెంటు నిల్చుకోవడంతో రోగులు గంటల తరబడి బయటనే బయటనే ఉండాల్సి వచ్చింది. అగ్ని ప్రమాదానికి కారణం పాడైపోయిన వైరింగ్, ఆస్పత్రిలో అంతర్గత విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడమేనని విద్యుత్ అధికారులు తేల్చి చెప్పారు. సంఘటన 8 గంటల ప్రాంతంలో జరిగింది. అదే రోగులు నిద్రించే సమయం అర్ధరాత్రి జరిగి ఉంటే పెను ప్రమాదం సంభవించేది అని పలువురు చర్చించుకున్నారు. డయాలసిస్ సెంటర్ రాత్రి వేళలో నిర్వహణ జరగదు. అదే పగలు జరిగి ఉంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉండేది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఆసుపత్రి సిబ్బంది పలువురు ఊపిరి పీల్చుకున్నారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం: డాక్టర్ రాహుల్ రెడ్డి

ఎల్ బినగర్: మేజర్ న్యూస్ :రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారికి ప్రాణం కాపాడిన వారం ఐతం అని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ చిన్నమారి రాహుల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా చైతన్యపురి ప్రాణహిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎల్ బినగర్ సంఘం బ్లడ్ బ్యాంకు నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ చాలామందిలో రక్తం దానం చేయడం వల్ల బలహీనపడతారని అపోహలు ఉన్నాయని, రక్తం దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు. యుక్త వయసులో ఉన్నవారు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ శిబిరంలో దాదావు 150మంది పాల్గొని రక్త దానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, గిరి యాదవ్, డాక్టర్ గిరి వర్ధన్, డాక్టర్ అలేఖ్య నాయుడు, సిబ్బంది నాగిరెడ్డి, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంతన్ గౌరెల్లి ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ పంపిణీ

### ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింద్ నాయక్



యాచారం , మేజర్ న్యూస్ (జూన్ 15): మండల పరిధిలో మంతన్ గౌరెల్లి లో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు స్కూల్ యూనిఫా మ్స్ ఎంపిటిసి కొర్ర జ్యోతి అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... పాఠశాలలో మౌనిక సదుపాయాలు పరిశీలించారు. వాటర్ సమస్యల తో పాటు ఇతర సమస్యలు ఎంపిటిసి నిధుల నుండి మంజూరు చేస్తానని ప్రధానోపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. విద్యార్థులతో కలిసి మరియు ఉపాధ్యాయులతో మొక్కలు నా టే కార్యక్రమా ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఆర్ ప్రెసిడెంట్ పఠాన్ అలీ ఖాన్. మాజీ వార్డు సభ్యులు పూజా రమేష్, కిషన్, సభావ త్ విజేందర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవ కేంద్రం ఏర్పాటు

- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి
- యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 15): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... యాచారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రజా పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో గృహ జ్యోతి, ఉచిత విద్యుత్ అనే పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా.. సరి చూడవలసిన బాధ్యత అధికారులదే అని సూచించారు. ఎవరైతే లబ్ధిదారులు ఈ రెండు పథకాలు లబ్ధి పొందని వాళ్లు మండల పరిషత్తులో సేవా కేంద్రం లో అధికారుల ను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏపీ ఓ లింగయ్య, చింతుళ్ళ సెక్రటరీ లత, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయహుండీ చోరికి యత్నించిన వారి చేతిలో వ్యక్తికి గాయాలు

★దాడికి పాల్పడి పరారైన ఇద్దరు దుండగుల గుర్తింపు

– కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు


నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 15): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయ హుండీని శనివారం సాయంత్రం ఇద్దరు దుండగులు ఇనుపరాడ్‌తో ధ్వంసం చేస్తుండగా అడ్డుకోబోయిన చిన్న తుప్రాన్‌కు చెందిన పెద్ద నర్సింహులుపై దాడికి పాల్పడి పరారైనట్లు నందగామ సి.ఐ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల మేరకు ఆలయహుండీ ఛోరీకి యత్నించి అడ్డుకోబోయిన పెద్ద నర్సింహులుపై పంచపల్లెంతో దాడికి పాల్పడి పరారైన దుండుగుల్లో ఒక వ్యక్తిని హుస్సేన్‌గా, మరోవ్యక్తి యోగేష్‌రావు సాహెబ్ సింగరేగా విచారణలో వెల్లడైనట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు హుండీ ధ్వంసానికి యత్నించిన దుండగులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ తెలిపారు. ఈ మేరకు హుండీ ధ్వంసానికి పాల్పడ్డ దుండగుల వివరాలను ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య

ఆదివారం 16 జూన్ 2024

# మాడ్గుల సింగిల్‌విండోలో సి.ఇ.ఓ ముత్యపురెడ్డి చేతివాటం

- గత యేడాది వడ్ల కొనుగోలులో అలసత్వం వహించిన సిఇఓను ఆగస్టులో సస్పెండ్ డి.సి.ఓ
- సస్పెన్షన్ విషయాన్ని బయటికి పొక్కనివ్వకుండ విధుల్లో కొనసాగుతున్నట్లు 7నెలల పూర్తి వేతనం పొందిన వైనం
- ఆలస్యంగా విషయం తెలుసుకున్న సింగిల్‌విండో పాలకవర్గసభ్యులు సి.ఇ.ఓ తీరుపై ఆగ్రహం
- శనివారం జిల్లా కోఆపరేటివ్ అధికారిణిని కలిసి ఫిర్యాదు చేసిన పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు
- రైతుల సభ్యత్వ రుసుము, పిఏసిఎస్ నిధులు సైతం సి.ఇ.ఓ గోల్‌మాల్ చేశారని డైరెక్టర్ల ఆరోపణ
- తీసుకున్న వేతనం, రైతుల సభ్యత్వ రుసుమును సింగిల్‌విండో ఖాతాలో జమచేయని పక్షంలో సి.ఇ.ఓను విధుల నుండి తొలగిస్తామని డి.సి.ఓ హెచ్చరించినట్లు సమాచారం









మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 15): జిల్లా అధికారి సస్పెండ్ చేస్తే ఎవరికి తెలుస్తది అనుకున్నాడో లేక ఎవరైనా నిలదీస్తే విహారయాత్రలకు పంపొచ్చులే అనుకున్నాడో గాని మాడ్గుల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముత్యపురెడ్డి గత యేడాది ఆగస్టు నుండి సస్పెన్షన్‌లో ఉండి కూడ విధుల్లో కొనసాగుతున్నట్లు అందరిని నమ్మించి ఏకంగా 7 నెలల పూర్తి వేతనం పొంది అటు జిల్లా అధికారులతో పాటు ఇటు సింగిల్‌విండో పాలకవర్గాన్ని ముక్కునవేలేసుకునేలా చేశాడు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండలంలో సింగిల్‌విండో, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో గత యేడాది ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన 58మంది రైతుల వివరాలను నిర్ణీత గడువులోగా ఓపిఎంఎస్ ఫార్మెట్‌లో పొందుపర్చాల్సిన సి.ఇ.ఓ ముత్యపురెడ్డి తీవ్ర అలసత్వం చూపినట్లు విచారణలో వెల్లడి కావడంతో గత యేడాది ఆగస్టు 28న రంగారెడ్డి జిల్లా కోఆపరేటవ్ అధికారిణి ఆయనను సస్పెండ్ చేశారు. అయినప్పటికి సస్పెన్షన్ విషయాన్ని రైతులకు, సింగిల్‌విండో చైర్మన్, డైరెక్టర్లు మొదలు కార్యాలయ సిబ్బందికి సైతం తెలువకుండ జాగ్రత్త పడ్డ సి.ఇ.ఓ ముత్యపురెడ్డి విధుల్లో కొనసాగుతున్నట్లు రోజువారీ మాధిరిగానే కార్యాలయానికి వచ్చిపోతూ సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి అప్రూవల్ పొంది ఏకంగా 3లక్షల 50వేలకు పైగా 7నెలల పూర్తి వేతనాన్ని తీసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో శనవారం సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ తిరుమల్‌రెడ్డి, డైరెక్టర్లు కొప్పుల జగన్‌గౌడ్, బాలమోని వెంకటయ్యగౌడ్, బొజ్జ జక్పాల్‌రెడ్డి, రాజమోని రమేష్‌యాదవ్‌లు సీ.ఇ.ఓ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు అందకుండ నిర్లక్ష్యం వహించడమే కాకుండ జిల్లా అధికారిణి సస్పెండ్ చేసిన విషయాన్ని దాచిపెట్టి పాలకవర్గాన్ని మోసగించడం ఏమిటని నలదీశారు. అదేవిధంగా ఇటీవల సింగిల్‌విండోలో సభ్యత్వనమోదు రుసుము కింద రైతుల నుండి వసూలు చేసిన నగదును నేటికి పిఏసిఎస్ ఖాతాలో ఎందుకు జమచేయలేదని ప్రశ్నించడంతో సి.ఇ.ఓ ముత్యపురెడ్డి ఖంగుతిని పాలకవర్గసభ్యులకు బదులివ్వలేకపోయాడు. దీంతో చైర్మన్ తిరుమల్‌రెడ్డితో పాటు డైరెక్టర్లు హుటాహుటిన రంగారెడ్డి జిల్లా డిసిఓ కార్యాలయానికి చేరుకొని ముత్యపురెడ్డి తీరుపై ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సస్పెన్షన్‌లో ఉండి 7 నెలల పూర్తివేతనం పొందిన ముత్యపురెడ్డిపై జిల్లా కోఆపరేటివ్ అధికారిణి దాత్రిదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీసుకున్న వేతనంతో పాటు రైతుల నుండి వసూలు చేసన సభ్యత్వరుసుమును వారం రోజుల్లో సింగిల్‌విండో ఖాతాలో జమచేయాలని, ఒకవేళ జమచేయని పక్షంలో విధుల నుండ తొలగించడం జరుగుతుందని సి.ఇ.ఓను హెచ్చరించినట్లు పిఎసిఎస్ డైరెక్టర్లు కొప్పుల జగన్‌గౌడ్, బాలమోని వెంకటయ్యగౌడ్, బొజ్జ జక్పాల్‌రెడ్డిలు వివరించారు. ఈ సందర్భంగా వారు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సిఇఓ ముత్యపురెడ్డి నిర్లక్ష్యవైఖరితో సింగిల్‌విండోలో సభ్యత్వం పొందిన రైతులందరికి సకాలంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంటరుణాలు, పంటల సాగుకు అవసరమయ్యే ఎరువులు అందించలేకపోతున్నట్లు తెలిపారు. సింగిల్‌విండో పనితీరును భ్రష్టుపట్టించి రైతులకు సింగిల్‌విండో పట్ల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్న సిఇఓను తక్షణమే విధుల నుండి తొలగించి నూతన సి.ఇ.ఓను నియమించాలని జిల్లా ఉన్నతాధికారులను కోరనున్నట్లు వారు పేర్కొన్నారు.

## విద్య వ్యాపారం చేస్తున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాలను వెంటనే సీజ్ చేయాలి : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్







తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(జూన్ 15) :అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం తుర్కయంజాల్ మున్సిపలిటి పరిధిలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు దిక్కరించి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,యూనిఫామ్స్ ,స్కూల్ బ్యాగ్స్ పై అధిక మొత్తంలో వసులు చేస్తూ విక్రయిస్తున్నారన్నారు .దీంతో విద్యార్థుల నుండి పెద్ద మొత్తంలో దోపిడీ చేస్తున్నారని, లిటిల్ ఫ్లవర్ పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ధర్నా చేయడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలో నోటు బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ఇతర స్టేషనరీ సంబంధించిన లావాదేవీలు జరపకూడదని ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వడం సరి కాదన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తూ నోటు బుక్స్ స్కూల్ డ్రెస్ లను అమ్ముతూ విద్యా వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాకు దిగిన నాయకులతో పాఠశాల యాజమాన్యం తీవ్ర వాగ్వాదం చేసిందని, విద్యార్థి నాయకుల, విద్యాశాఖ అధికారుల పై అసభ్య పదజాలంతో దూషించిన వారిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఇలాంటి విద్య వ్యాపారులపై ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తూ, అవి సరిపోక పుస్తకాలు, డ్రెస్సులు , ట్రాన్స్పోర్ట్ పేరుతో తల్లితండ్రుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తుందన్నారు. విద్య హక్కు చట్టాన్ని పాటించని ఇలాంటి స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశి వర్ధన్ రెడ్డి, అరుణ్ గౌడ్, పల్లపు శివకుమార్, గండికోట శివ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

### బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోడ అబ్బయ్య



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 15): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోడ అబ్బయ్య డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్పంచుల పదవులు నాలుగు నెలలు గడుస్తున్న.. ఇప్పటికీ స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం గ్రామ పం చాయతీలలో అభివృద్ధి కుంటుపడిపోయిందని అన్నారు. సర్పంచులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు లేక కుటుంబం జీవనోపాధి గడిచే పరిస్థితి లేదని అన్నారు.

## మేనమామ హత్య చేసిన అల్లుడు రిమాండ్ : పరారీలో ఉన్న స్నేహితుడు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 15):డబ్బులు ఇవ్వడం లేదని మేనమామను హత్య చేసిన మేనల్లుడిని, హత్యకు సహకరించిన స్నేహితున్ని శనివారం చేవెళ్ల పోలీసులు రిమాండ్ కు తరలించారు. సిఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తంగడపల్లి గ్రామానికి చెందిన రుల్లాఖాన్ అక్క కొడుకు ఖాజా పాషా డబ్బుల కోసం హత్య చేశాడని తెలిపారు. రుల్లా ఖాన్ వారసత్వంగా వచ్చిన భూమిలో వాటా ఇవ్వాలని లేదా డబ్బులు ఇవ్వాలని అక్క కొడుకు ఖాజా పాష పట్టుపట్టాడు. భూమిలో వాటా కాకుండా రెండు లక్షలు ఇస్తానని మామ అన్నాడు. ఎక్కువ డబ్బులు ఇవ్వాలని పట్టుబడితే ఇద్దరు మధ్య గొడవ జరిగింది. డబ్బులు ఇవ్వడం లేదని కక్షతో మామను హత్య చేసేందుకు ఖాజా పాషా నిశ్చయించుకున్నాడు. 15 రోజుల నుంచి రుల్లా ఖాన్ ఒక్కడే గ్రామంలో ఉంటున్నాడని తెలుసుకున్న ఖజా పాషా హత్య చేసేందుకు స్నేహితుల సహకారం తీసుకున్నాడు. నగరంలోని చిన్ననాటి స్నేహితుడు షేక్ ముస్తఫాను, మరో స్నేహితుడు అప్సర్ సహకరించమని కోరాడు. వాళ్ళు ఒప్పుకోవడంతో గురువారం ముగ్గురు కలిసి మద్యం సేవించి స్కూటీపై రాత్రి 11 గంటల సమయంలో తంగడపల్లి లోని మామ రుల్లా ఖాన్ ఇంటికి వచ్చారు. ఖాజా పాషా భూమి గురించి మామను అడిగితే తర్వాత మాట్లాడదామని పడుకోమన్నాడు. రాత్రి రెండు గంటల సమయంలో నిద్రిస్తున్న మామను ఖాజా పాషా తన వెంట తీసుకువచ్చిన కత్తితో కడుపులో మూడుసార్లు పొడిచాడు. నిద్ర నుంచి మేల్కొన్న రుల్లా ఖాన్ అరవ బోతుండగా ముస్తఫా నోరు మూసి పట్టుకున్నాడు. వెంటనే ఖజా పాషా అదే కత్తితో వివిధ భాగాలలో విచక్షణరహితంగా పొడిచి మామను హత్య చేసినట్లు చెప్పారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా అల్లుడే హత్య చేసినట్లు తేలడంతో ఖాజా పాష అతని స్నేహితుడు ముస్తాపను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించినట్లు చెప్పారు. పరారీలో ఉన్న అప్సర్ ను త్వరలో పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## గురునానక్ కాలేజీ విద్యార్థి సూసైడ్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 15): గురునానక్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కేంద్రంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న నరేంద్ర (27) ఎంబీఆర్ నగర్ ఎస్.వి బాయ్స్ హాస్టల్ లో ఉంటూ , ప్రైవేటు ఉద్యోగం చేస్తూ చదువుతున్నాడు. శుక్రవారం రాత్రి సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ఈ నరేంద్ర కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యల వల్ల ఇబ్బందులకు గురయ్యాడని నరేంద్ర తండ్రి రాంబాబు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతుడుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.